క్లుప్తంగా

ఉపాధి పనులు కల్పించాలని వినతి


అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

పొందూరు: మండలంలోని గోకర్నపల్లి గ్రామంలో కొన్నెళ్లుగా ఉపాధి పనులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని, తక్షణమే పనులు కల్పించాలని మాజీ సర్పంచ్ సీపాన శ్రీరంగనాయకులతో కలిసి 40 మంది వేతన దారులు కోరారు. ఈ మేరకు ఎంపీడీవో సూర్యనారాయణ, ఏపీవో శ్రీనివాసరావులకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. దీనికి స్పందించిన అధికారులు పనులు కల్పిస్తామని హామీనిచ్చారు.

భక్తి శ్రద్ధలతో పంచామృతాభిషేకం


హోమ పూజలు చేస్తున్న వేదపండితులు

కొత్తూరు: కొత్తూరులోని సీతారామాలయ ఏడో వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి భక్తి శ్రద్ధలతో పంచామృతాభిషేకం చేశారు. పూజా కార్యక్రమాల్లో అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

విత్తనాలు పంపిణీ


దూకులపాడులో విత్తనాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

నరసన్నపేట: ఖరీఫ్ సీజన్ ప్రారంభవం కావడంతో రైతు భరోసా కేంద్రాల వద్ద విత్తనాలు పంపిణీ ప్రక్రియ ఆరంభమైంది. దూకులపాడు, మాకివలస గ్రామాల్లో రాయితీ వరి విత్తనాలను శుక్రవారం అధికారులు, నాయకులు పంపిణీ చేశారు. దూకులపాడులో సర్పంచ్ అల్లు అశిరినాయుడు, వీఏఏ రమలు విత్తనాలు పంపిణీ చేశారు.

జీవాల్లో మరణాల శాతం తగ్గించుకోవాలి


మాట్లాడుతున్న కరుణాకరరావు

పాతపట్నం: జీవాల్లో మరణాల శాతం తగ్గించుకోవడానికి సంబంధిత యజమానులు ప్రయత్నించాలని పాతపట్నం పశువైద్యశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ మంచు కరుణాకరరావు అన్నారు. జీవాల్లో శరీర బరువు పెరగడానికి కచ్చితంగా నట్టల నిరవారణ మందులు వేయించుకోవాలని సూచించారు. శుక్రవారం తన కార్యాయలంలో విలేకరులతో మాట్లాడారు. గొర్రెలు, మేకలకు ప్రతి మూడు నెలలకు నట్టల నివారణ మందులు విధిగా వేయించాలన్నారు. ప్రభుత్వం సంవత్సరానికి రెండు సార్లు ఉచితంగా ఈ మందులను సరఫరా చేస్తుందన్నారు. పాతపట్నం, మెళియాపుట్టి మండలాల్లో 20,193 వేల గొర్రెలు, 23,893 వేల మేకలు ఉన్నాయన్నారు.

మలేరియా నివారణే లక్ష్యం


దోమల నివారణ మందును పిచికారీ చేయిస్తున్న సిబ్బంది

నరసన్నపేట: దోమలను నివారిస్తే మలేరియా జ్వరాలు అదుపు చేయవచ్చని ఉర్లాం ఎంపీహెచ్ఈఓ గణపతిరావు అన్నారు. మలేరియా నివారణలో భాగంగా ఉర్లాం బీసీ బాలుర వసతి గృహంలో దోమల నివారణ మందును శుక్రవారం పిచికారీ చేయించారు. ప్రతీ ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పీహెచ్‌సీ సిబ్బంది జి.వెంకటరమణ, సూర్యకాంతం, కూర్మారావు, కళావతి ఉన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం


సాయాన్ని అందిస్తున్న దృశ్యం

హిరమండలం: మేజర్ పంచాయతీ హిరమండలం మైత్రీకాలనీకి చెందిన గొండు రమేష్ శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. ఇతనికి భార్య, మూడు సంవత్సరాల పాప, రెండు నెలల బాబు ఉన్నారు. రమేష్ కారు డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. నిరుపేద కుటుంబం కావడంతో మృతిని కుటుంబానికి స్థానిక టీడీపీ నాయకులు లాడె శ్రీకృష్ణ, బలరాంలు రూ.10 వేలు ఆర్థికసాయం అందించారు.


హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఆసనాలు వేస్తున్న విద్యార్థులు


నరసన్నపేట: ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో యోగాసనాలు వేస్తున్న మహిళలు


బూర్జ: ఓవీపేట ఏపీ మోడల్ స్కూల్‌లో యోగాపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

ఊరూరా యోగానందం


సారవకోట: సారవకోట కేజీబీవీలోయోగాసనాలు వేస్తున్న విద్యార్థినులు

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని వక్తలు అన్నారు. ప్రపంచ యోగా దినోత్సవాన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, కోర్టులు, కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థలు, గ్రంథాలయాల్లో శుక్రవారం నిర్వహించారు. యోగాతో చేకూరే ప్రయోజనాన్ని వివరించారు. రోజూ ఆసనాలు వేయడం ద్వారా వ్యాధులు దరిచేరవన్నారు. దీర్ఘ కాలిక వ్యాధులు దూరమవుతాయని చెప్పారు. మానసిక ప్రశాంతత చేకురుతోందన్నారు. యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రభుత్వ సిబ్బంది ఆసనాలు వేశారు. యోగా శిక్షకులను సత్కరించి గౌరవించారు.


నరసన్నపేట: సత్యవరం ఉన్నత పాఠశాల ఆవరణలో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు



బూర్జ: ఆసనాలు వేస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది


ఎల్.ఎన్.పేట:ప్రభుత్వ జూనియర్ కాలేజీలో యోగాసనాలపై అవగాహన కలిగిస్తున్న ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసరావు తదితరులు


నరసన్నపేట: ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో యోగా ప్రాధాన్యతను వివరిస్తున్న యోగా గురువు సదాశివుని రవి


ఆమదాలవలస: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యోగా చాంపియన్ లగుడు లక్ష్మి ఆధ్వర్యంలో విద్యా


మెళియాపుట్టి: యోగా గురువు ఎం.రమేష్‌ను సత్కరిస్తున్న దృశ్యం


కొత్తూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో యోగా చేస్తున్న జూనియర్ జడ్జి కె.రాణి



జలుమూరు: జలుమూరు కేజీబీవీలో ఆసనాలు వేస్తున్న విద్యార్థులు


సరుబుజ్జిలి:చినకాగితాపల్లి హైస్కూల్‌లో యోగాసనాలు వేస్తున్న అధ్యాపకులు


పొందూరు: యోగా చేస్తున్న పొందూరు కోర్టు జడ్జి బి.జోత్స్న, సిబ్బంది


హిరమండలం ఓంశాంతి భవన్‌లో యోగాసనాలు వేస్తున్న దృశ్యం


పాతపట్నం: పాతపట్నం కోర్టు ఆవరణలో ఆసనాలు వేస్తున్న జడ్జి మానెం రోషిని


పాతపట్నం:శాఖగ్రంథాలయంలో యోగా శిక్షకులను సత్కరిస్తున్న దృశ్యం


కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యోగా చేస్తున్న ఉపాధ్యాయులు

ఉపాధి, పారిశుద్ధ్య పనులు పరిశీలన

కొత్తూరు: పారాపురం, సిరుసువాడ, ఇరపాడుగూడతో పాటు పలు గ్రామాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఎంపీడీవో త్రివిక్రమరావు శుక్రవారం పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే కర్లెమ్మ గ్రామలో జరుగుతున్న ఉపాధి పనులను కూడా పరిశీలించారు. కొలతల ప్రకారం పనులు చేయాలని వేతన దారులకు సూచించారు. జగనన్న కాలనీల్లో నిర్మించిన ఇళ్లను పరిశీలించారు


ఉపాధి పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో త్రివిక్రమరావు

సోషల్ ఆడిట్‌కు సహకరించాలి


మాట్లాడుతన్న లవరాజు

హిరమండలం: ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులపై గ్రామాల్లో నిర్వహించే సోషల్ ఆడిట్‌కు ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధి సిబ్బంది, వేతనదారులు సహకరించాలని డీవీవో లవరాజు కోరారు. స్థానిక వెలుగు కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో 2023–24 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనులపై సోషల్ ఆడిట్ బృందాలు గ్రామాల్లోకి వచ్చి ఆడిట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉపాధి పనులతో పాటు పంచాయతీ రాజ్, ఐటీడీఏ, ఆర్‌డబ్ల్యూస్ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన మెటీరియల్ వర్కులు, సామాజిక పింఛన్ల పంపిణీపై కూడా ఆడిట్ నిర్వహిస్తారన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనులకు సంబంధించిన రికార్డులను సోషల్ ఆడిట్ బృందానికి అందజేయాలని ఏపీవోకు సూచించారు. సమావేశంలో ఏపీడీ పి.రాధ, ఏపీవో ఎ.శ్రీనివాస రావు, జెడ్పీటీసీ సభ్యులు పొగిరి బుచ్చిబాబు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు తూలుగు తిరుపతిరావు, సోషల్ ఆడిట్ ఎస్సార్పీ తిరుపతిరావు, డీఆర్పీలు ఉన్నారు.

ఎమ్మెల్యే రవికుమార్ రాక రేపు

ఆమదాలవలస: ఆమదాలవలస ఎమ్మెల్యేగా విజయం సాధించి తొలిసారిగా ఈ నెల 23వ తేదీన జిల్లాకు వస్తున్న కూన రవికుమార్‌కు ఘనస్వాగతం పలకాలని టీడీపీ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి తమ్మినేని విద్యాసాగర్ కోరారు. ఆమదాలవలసలోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ఆదివారం ఉదయం పది గంటలకు విశాఖపట్నం విమానాశ్రయానికి ఎమ్మెల్యే చేరుకుంటారని.. అక్కడ నుంచి జాతీయరహదారి మీదుగా మధ్యాహ్నం ఒంటి గంటకు శ్రీకాకుళం సింహద్వారం వద్దకు చేరుకుంటారన్నారు. అక్కడ నుంచి శ్రీకాకుళంలోని పలువురు దేశ, రాష్ట్ర నాయకుల విగ్రహాలకు పూలమాలలు వేస్తారన్నారు. అనంతరం ఆమదాలవలస ఎన్‌టీఆర్ కూడలివద్ద గల ఎన్టీరామారావు విగ్రహం వద్దకు మధ్యాహ్నం మూడు గంటలకు చేరుకుంటారని వివరించారు. కారులు ఉన్న నాయకులు విశాఖకు, ద్విచక్ర వాహనం గల నాయకులు శ్రీకాకుళం సింహద్వారం వద్దకు రావాలని కోరారు. సమావేశంలో టీడీపీ నాయకులు సనపల ఢిల్లేశ్వరరావు, అన్నెపు భాస్కర రావు, మొదలవలస రమేష్, గొండు రమణమూర్తి, ఎండా అప్పలనాయుడు, జ్యోతిరావు, చెల్లంనాయుడు, శ్రీదేవి ఉన్నారు.


మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

స్టూడెంట్‌కిట్లు పంపిణీ


సరుబుజ్జిలి:పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం


సారవకోట: స్టూడెంట్ కిట్లను అందజేస్తున్న అధికారులు

సారవకోట: మండల కేంద్రంలోని కేజీబీవీలో ఎంపీడీవో రాంబాబు విద్యార్థులకు స్టూడెంట్ కిట్లను శుక్రవారం పంపిణీ చేశారు. ఎంఈవోలు ఎంవీ రమణ, భూలక్ష్మి, కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు.

సరుబుజ్జిలి: బురిడివలస ప్రాథమిక పాఠశాలలో స్టూడెంట్‌కిట్లను పంపిణీ చేశారు. వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హిరమండలం: పింద్రువాడ కాలనీ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు సూడెంట్‌కిట్లను ప్రధానోపాధ్యాయులు పల్లి రాంబాబు అందజేశారు. ఉపాధ్యాయులు గిరిబాబు, విజయకుమారి, బీనాకుమారి, తారకరామారావు ఉన్నారు.

బూర్జ: మండలంలోని వావాం, లాభాం, డొంకల పర్త ప్రభుత్వ పాథమిక పాఠశాలల్లో స్టూడెంట్ కిట్లను విద్యార్థులకు టీడీపీ నాయకులు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆమదాలవలస: పట్టణంలోని గేటు సమీపంలో ఉన్న మున్సిపల్ హైస్కూల్లో విద్యార్థులకు స్టూడెంట్‌కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా టీడీపీ కార్యాలయ సమన్వయ కార్యదర్శి మొదలవలస రమేష్, వార్డు ఇన్‌చార్జి ధవళ అప్పలనాయుడు పాల్గొన్నారు.


హిరమండలం: స్టూడెంట్‌కిట్లతో పింద్రువాడ విద్యార్థులు


బూర్జ: డొంకలపర్తలో కిట్లను అందజేస్తున్న నాయకులు



ఆమదాలవలస: పుస్తకాలు పంపిణీ చేస్తున్న రమేష్

పుస్తకావిష్కరణ రేపు

ఆమదాలవలస: స్థానిక రైల్వే గేటు సమీపంలో ఉన్న ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో ఈ నెల 23వ తేదీ ఉదయం 9:30 గంటలకు మూడు పుస్తకాలను ఆవిష్కరించనున్నట్లు విశ్వసాహితీ అధ్యక్షులు పొన్నాడ వరాహ నరసింహులు మాస్టారు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ తెలుగు కవుల కవితా సంకలనం, కవనవనం, వినుడు మంచి మాటలు అనే మూడు పుస్తకాలను ఆవిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ప్రముఖ కథా రచయిత అట్టాడ అప్పలనాయుడు. ప్రముఖ కవి, రచయిత గంటేడ గౌరీ నాయుడు, ప్రముఖ ఉపన్యాసకులు డాక్టర్ సనపల నారాయణమూర్తి, సాహితీ ప్రస్థాన పత్రికా సంపాదకులు చీకటి దివాకర్ పాల్గొంటారన్నారు.

సర్టిఫికేట్స్ పోయినవి

కిక్కర మానస అనే నేను పాతపట్నం గ్రామం ఇంటి నుంచి జిరాక్స్ షాపుకు వెళ్లేటప్పుడు మధ్యలో నా యొక్క విద్యార్హతకు సంబంధించిన సర్టిఫికేట్స్ చేజారినవి. కన్సలిడేటెడ్ గ్రేడ్ సీట్ మరియు ప్రొవిజినల్ డిగ్రీ R.No. 138117 NIT వరంగల్. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్సుకు తెలియపరచగలరు.

కిక్కర మానస
పాతపట్నం గ్రామం, పాతపట్నం మం॥
సెల్: 9014338041

పిల్లల్ని పనుల్లో పెట్టుకోరాదు


బంగారం షాపులో చైల్డ్ లేబర్‌పై అవగాహన కల్పిస్తున్న అధికారులు

సారవకోట: చదువుకోవల్సిన పిల్లల్ని పనులలో పెట్టుకోరాదని కార్మికశాఖ అధికారి వి.జయ శంకర్ సూచించారు. మండల కేంద్రంలోని పలువు హోటళ్లు, దుకాణాలలో రెస్క్యూ ఆపరేషన్, చైల్డ్ లేబర్ చట్టంపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడిఈడు పిల్లలను పనుల్లో చేర్పించరాదని.. వారిని బడికి పంపించాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా పనుల్లో పెట్టుకునే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఐసీపీఎస్ సిబ్బంది జనార్దన రావు, పోలీసులు, బ్రిడ్స్ సిబ్బంది పాల్గొన్నారు.